291) శ్రీ

ప||	ఏమిగల దిందు నెంత గాలంబైన। పామరపు భోగ మాపదవంటి దరయ ॥

చ||	కొండవంటిది యాస గోడ వంటిది తగులు। బెండువంటిది లోని పెద్దతనము।
పుండు వంటిది మేను పోలించినను మేడి। పండు వంటిది సరస భావమింతయును॥

చ||	కంచువంటిది మనసి కలిమి గల దింతయును। మంచువంటిది రతి భ్రమత వంటిది।
మించువంటిది రూపు మేలింతయును ముట్టు। పెంచువంటిది దీని ప్రియమేమి బ్రాతి॥

చ||	ఆక వంటిదిజన్మ మడవి వంటిది చింత। పాకువంటిది కర్మ బంధమెల్ల।
యేకటను దిరువేంకటేశు దలచిన కోర్కి। కాక సౌఖ్యములున్న గని వంటి దరయ॥